## నేడు డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 14 : కరీంనగర్ జిల్లాలో డీఎస్సీ -24 ద్వారా ఉపాధ్యాయ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మాత్రమే ఉదయం 9 గంటల నుంచి రిపోర్ట్ చేయాలని, వారి వెంట మూడు ఫొటోలు, ఒరిజినల్ నియామక పత్రం, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని సూచించారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

### హాజరైన ఎమ్మెల్యేలు.. దూరంగా ఉన్న మంత్రులు

కొత్తపల్లి, అక్టోబర్ 14 : కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సత్తు మల్లేశం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్, చొప్పదండి, పెద్దపల్లి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, విజయ రమణారావు ఈ కార్యక్రమానికి హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుతోపాటు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అయితే, ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకాకపోవడంపై ఆ పార్టీలో జోరుగా చర్చ జరిగింది. జిల్లాలో ఏ చిన్న కార్యక్రమం ఉన్నా హాజరవుతున్న మంత్రి పొన్నం ఒక గ్రంథాలయ చైర్మన్ బాధ్యతల స్వీకారానికి దూరంగా ఉండడం గమనార్హం. మంత్రి సిఫారసు చేసిన వారికి కాకుండా సీఎం వ్యక్తిగా చెప్పుకొనే సత్తు మల్లేశంకు ఈ పదవి ఇచ్చారని ఇప్పటికే ఆ పార్టీలో ప్రచారం జరుగుతుండగా.. బాధ్యతల స్వీకారానికి ఆయన హాజరుకాకపోవడం ఆ ప్రచారానికి మరింత బలం చేకూరినట్లయింది. ఈ నేపథ్యంలో మరో పది రోజుల్లో ఇన్‌చార్జి మంత్రితోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ను పిలిచి కార్యక్రమం చేస్తానంటూ సత్తు మల్లేశ్ ప్రకటించగా.. దానికి మంత్రులు వస్తారా..లేదా? అన్న విషయం మున్ముందు తేలనుంది.



గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లేశం, అభినందిస్తున్న శాసన సభ్యులు

**గ్రంథాలయ అభివృద్ధి కోసం శ్రమిస్తా**

గ్రంథాలయ అభివృద్ధి కోసం శ్రమిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ సత్తు మల్లేశం తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సాయంత్రం విలేకరులతో చిట్‌చాట్ చేశారు. తానెప్పుడూ పదవులు ఆశించలేదని, తన కష్టాన్ని గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి ఈ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. తాను సొంతంగా రూ.20 లక్షల వరకు నిధులు ఖర్చు చేసైనా అభివృద్ధికి పాటుపడతానన్నారు.

## అంచనాల పెంపుపై విచారణకు ఆదేశం

కార్పొరేషన్, అక్టోబర్ 14 : కరీంనగర్‌లోని వివిధ చౌరస్తాల సుందరీకరణ పనుల్లో ఇష్టారాజ్యంగా అంచనా రేట్లను పెంచి అధికారులు అవినీతికి పాల్పడ్డారని పేర్కొంటూ ఇటీవల కార్పొరేటర్ బండారి వేణు ఇచ్చిన ఫిర్యాదుపై సీడీఎంఏ స్పందించింది. ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేయాలంటూ ఆర్‌డీఎంఏ (రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) ఆదేశాలు ఇచ్చింది.




శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15



సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
GLOBAL CINEMAS LLP



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP